# ఫిష్షింగ్ కన్వెన్షను, 2007లో పని

అంతర్జాతీయ కార్మిక సంస్థకు చెందిన అంతర్జాతీయ కార్మిక సదస్సు, 96వ సభ
లో, జూన్, 2007లో స్విడ్జర్లాండ్‌లోని జెనీవాలో అనుసరించిన ఫిష్షింగ్ కన్వెన్షను, 20
07 పనిని, తేలికగా అవగాహన కల్పించుటకు, ఈ చిరుపుస్తకం ప్రయత్నించుచున్నది. ఇ
ది కన్వెన్షనులోని ఏనిబంధనలకు, వివరణార్ధము యిచ్చుటలేదు. ఏవిధంగాను ఇందుల
ో వున్నటువంటి అసలైన నిబంధనలను, ప్రత్యామ్నాయముగా పరిగణించరాదు. కన్వెన్షన
ం, అంతర్జాతీయ కార్మిక సంస్థ పనితీరు, అంతర్జాతీయ కార్మిక సదస్సులపై ముఖ్యంగా ఎ
టువంటి అవగాహనా లేనివారికి సహకరించుటకు, తద్వారా సంబంధించిన సూచనల
ం అర్ధంచేసుకుని,లబ్ధిపొందుటకు, ఈ పుస్తకం ఉద్ధేశించబడినది. ప్రధానంగా, ఈ పుస్త
కం అభివృద్ధిచెందుతున్న దేశాలలోని, వృత్తిపరమైన సన్నకారు మత్స్యకారులకు సంబంధి
ంచిన కన్వెన్షనులోని అవకాసమున్న లాభాలు అర్ధంచేసుకునుటకు, అంతరార్ధాన్ని గ్రహి
ంచుటకు చేపలుపట్టు కార్మికులకు, వారి సంస్థలకు ఉపయోగపడగలదు.

## విషయసూచిక

**1. పీఠిక**

*ఫిషింగు కన్వెన్షను, 2007లో పనిఏమిటి?

**2. అంతర్జాతీయ కార్మిక సంస్థ**

* అంతర్జాతీయ కార్మిక సంస్థ (అం.కా.సం) అంటే ఏమిటి?

* అంతర్జాతీయ కార్మిక సంస్థ ఏమిచేస్తుంది?

* అంతర్జాతీయ కార్మిక సంస్థ యొక్క సంస్థాగత విధానం ఏమిటి?

* అంతర్జాతీయ కార్మిక సంస్థ ముప్పేట నిర్మాణం ఏమిటి?

* కార్మిక వ్యవస్థను మెరుగు పరచుటకు, అంతర్జాతీయ కార్మిక సంస్థకు ఎటువ ంటి మార్గములున్నవి?

* ఒక కన్వెన్షను లేదా సిఫార్సును అంతర్జాతీయ కార్మిక సంస్థ ఎలా అనుసరిస్తు ంది?

**3. అంతర్జాతీయ కార్మిక సంస్థ - చేపల వేట సాగించు విభాగము**

* చేపల వేట సాగించే విభాగముతో అంతర్జాతీయ కార్మిక సంస్థ యొక్క ప్రమే యము ఏమిటి?

* సముద్రపు చేపల వేటలో కొత్త కార్మిక ప్రమాణికములను అభివృద్ధి చేయుటలో అంతర్జాతీయ కార్మిక సంస్థ ఏమి చేయగలిగింది?

**4. ఫిషింగు కన్వెన్షను 2007లోని పని**

* 2007 ఫిషింగు కన్వెన్షను పనిలోని ప్రత్యేకత ఏమిటి?

* ఫిషింగు కన్వెన్షను 2007 పనిలో ముఖ్యావసరాలు ఏమిటి?

* కన్వెన్షనుల లక్ష్యాలను సాధించుటకు ప్రత్యేకతలు ఏమి?

* ఫిషింగు కన్వెన్షను 2007 పని స్వభావం ఏమిటి?

* "సదా అనుసరించు" విధానము అనగా నేమి?

**5. వృత్తి పర సన్నకారు చేపల వేటలు**

* సన్నకారు చేపల వేటలలో నున్న కార్మికుల ప్రామాణికముల తలంపుపై ఎందుకు ప్రాముఖ్యత ఇవ్వవలసియున్నది?

* ఫిషింగు కన్వెన్షను 2007, పనివలన వృత్తి పరమైన సన్నకారు మత్స్యకారులు, చేపలవేట సాగించునౌకలు ఎలా లబ్ధిపొందుతారు?

* ఫిషింగు కన్వెన్షను, 2007 పని, అన్నిరకాల వేటగాళ్ళకు, చేపల వేటలు సాగిం చునౌకలకు వర్తిస్తుందా?

* దరినుండి వేటాడే కార్యక్రమాలలోని వేటగాళ్లకు, ఫిషింగు కన్వెన్షను 2007 పని ఎలా ఉపయోగపడుతుంది?

* ఫిషింగు కన్వెన్షను, 2007, పనిలోలబ్ధిపొందే వేటగాళ్లవలె, ఒడ్డునుండి వేటాడే వేటగాళ్లు లబ్ధిపొందుటకు వేటగాళ్లు, పౌర సంఘసంస్థలు ఏమి చేయాలి?

**6. ముందుకు మార్గము**

* సభ్యదేశాలు ఫిషింగు కన్వెన్షను 2007 పని, అనుసరించుటకు, ఆమోదించుటకు చేపట్టవలసిన పనులు ఏమిటి?

* ఫిషింగు కన్వెన్షను 2007, పనిలోని ప్రొవిజన్లు అమలు పర్చుటలో, అభివృద్ధి చెందుతున్న దేశాలకు సహకరించుటకు ఏమైనా ప్రత్యేక ప్రొవిజన్లు ఉన్నాయా?

* ఫిషింగు కన్వెన్షను 2007 పని, సక్రమముగా అమలు జరిపేలా చేయుటకు వేటగాళ్లు, పౌరసంఘాల సంస్థలు ఏమిచేయాలి?

**7. ముగింపు**

* కొన్ని ముగింపు పరిశీలనలు.

# 1. పీఠిక

ఫిషింగ్ కన్వెన్షను, 2007లో పనిఏమిటి?

అంతర్జాతీయ కార్మిక సంస్థకు చెందిన అంతర్జాతీయ కార్మిక సదస్సులో, ప్రభుత్వము, కార్మికులు, యాజమానుల ప్రతినిధులచే అనుసరించిన ఫిషింగ్ కన్వెన్షను, 2007లోని పని చేపల వేట విభాగములో కొత్త ప్రామాణికాలు తెలుపుతోంది.

చేపలు వేటాడు నౌకలలో పనికి సంబంధించిన కనీస అవసరాలు, సేవలకు సంబంధించిన నిబంధనలు, వసతి, ఆహార విషయాలు, వృత్తిపరమైన రక్షణ, ఆరోగ్య రక్షణ, వైద్య సంబంధభద్రత, సాంఘిక భద్రతలు మున్నగు విషయాలలో వేటగాళ్ళకు తగిన పరిస్థితులు కల్పించేలా ఉండాలన్నది కన్వెన్షను ముఖ్యఉద్ధేశ్యము. ప్రస్తుతము అమలులోవున్న నిబంధనలలో చేర్చబడని కొత్త విషయాలు, అంటే, స్వదేశమునకు తిరిగి పంపే విషయము, కొత్త ఉద్యోగ కల్పన, సముద్రముపై వైద్య సదుపాయ కల్పన, వృత్తిపర భద్రత, ఆరోగ్యం, సాంఘిక రక్షణా భద్రత నిబంధనలను విధేయతతో ఆచరించుట, నిర్బంధముగా అమలుపరచుట మున్నగునవి తీర్చబడ్డాయి.

కన్వెన్షను, ప్రధానముగా పతాక దేశాలను లక్ష్యంగా ఎంచుకున్నాయి. అంటే చేపలువేట చేసే ప్రాంతాలకు సంబంధం లేకుండా, చేపలువేటాడే నౌకలను రిజిష్టరు చేసి, వానిపై అధికారము చెలాయించటానికి అవకాశముగల దేశాలు, దేశీయ రేవులలోని నౌకలకు, నియంత్రణావకాశాలు కన్వెన్షనులో కల్పించబడ్డాయి. అంటే నౌక యొక్క జాతీయతతో సంబంధంలేకుండా, వారి ఆధీనంలోని చేపల రేవులకు చేరిననౌకలపై, నియంత్రణా అధికారాలు వుంటాయి.

# 2. అంతర్జాతీయ కార్మిక సంస్థ

# అంతర్జాతీయ కార్మిక సంస్థ అంటే ఏమిటి?

ఆయా ప్రాంతాలలో పనిచేయు పరిస్థితులు, సమానావకాశాలు, సాంఘిక భద్రత, నిర్బంధించి పనిచేయించుట, సంఘము నెలకొల్పు స్వేచ్ఛ, కనీస వయోపరిమితిపై ఆంక్షలు మున్నగు విషయాలకు సంబంధించి, కార్మిక హక్కులకు సంబంధించి, అంతర్జాతీయ ప్రామాణీకాలను అభివృద్ధిపరచే, ఐక్య రాజ్య సమితికి సంబంధించిన నిపుణుల విభాగాన్ని అంతర్జాతీయ కార్మిక సంస్థ అంటారు.

మొదటి ప్రపంచయుద్ధపు అంతములో, 1919 సంవత్సరములో, కార్మికులను, తగురీతిలో నిర్వహించినట్లయితేనే, జగత్ శాంతి సాధించవచ్చుననే విశ్వాసముతో, దానిని ఆచరించుటకు అంతర్జాతీయ కార్మిక సంస్థ స్థాపించబడింది. అంతర్జాతీయ కార్మిక సంస్థ 1946వ సంవత్సరంలో, ఐక్య రాజ్య సమితి యొక్క ప్రప్రధమ నిపుణుల సంస్థగా, తయారయినది. లీగ్ ఆఫ్ నేషన్స్‌ను సృష్టించిన, ఇంకనూ మనుగడలోనున్న ట్రీటీ ఆఫ్ వెర్సైల్స్ ను సృష్టించిన ఘనత, అంతర్జాతీయ కార్మిక సంస్థకు చెందుతుంది. 1969వ సంవత్సరంలో తన 50వ వార్షికోత్సవ సభలో అంతర్జాతీయ కార్మిక సంస్థకు ప్రపంచశాంతి నోబుల్ ప్రైజు బహూకరించబడింది. స్వేచ్ఛ, సమానత్వం, భద్రత, మానవ హూందాతనముల విషయములలో స్త్రీ,పురుషులకు యోగ్యమైన, ఉత్పాదకమైన పని అవకాశాలు పెంపొందించుటకు అంతర్జాతీయ కార్మిక సంస్థ లగ్నమైవుంది. పనిలో హక్కులు, యుక్తమైన ఉద్యోగావకాశాలు కల్పించుట, సాంఘిక రక్షణ పెంపొందించుట, పనికి సంబంధించిన సమస్యలను, సంప్రదింపుల ద్వారా బలోపేతం చేయుట దీని ముఖ్య ఉద్దేశ్యం.

సాంఘిక న్యాయము, అంతర్జాతీయంగా గుర్తించిన మానవ, కార్మిక హక్కులను వృద్ధిచేయుటలోను, సంస్థ స్థాపనోద్దేశ్యమైన, కార్మిక శాంతే, అభివృద్ధికి ముఖ్యమైనదిగా భావిస్తూ అనుసరిస్తూ వుంది.

ఈనాడు యోగ్యమైన ఉద్యోగాలు, పనిచేసే వారు, వ్యాపారము చేసే వారు, శాంతి సౌభాగ్యాలతో వర్ధిల్లే, రకరకాల వాణిజ్యపరమైన పనిచేసే పరిస్థితుల కల్పనలో ముందంజకు పోవుటకు అంతర్జాతీయ కార్మిక సంస్థ సహకరిస్తోంది. అంతర్జాతీయ కార్మిక సంస్థలో సభ్యులు వివిధ దేశాలవారు. 2007 డిసెంబరు 20వ తేదీ నాటికి, సంస్థలో 181 వందంది సభ్యులు ఉన్నారు.

## అంతర్జాతీయ కార్మిక సంస్థ ఏమి చేస్తుంది?

ప్రధానమైన కార్మిక హక్కులలో కనీస ప్రమాణాలు నిర్ణయిస్తుంది; సంఘటిత పడటకు స్వేచ్ఛ; సంస్థాగత హక్కు; సమిష్టి బేరసారాలు; నిర్బంధంగా పనిచేయించు విధానపు రద్దు; సమానావకాశాలు, ఆదరణ, పనికి సంబంధించిన యావత్తు రంగంలో, ఇతర

పామాణిక నిబంధనలను ఏర్పరచి కన్వెన్షనులు, సిఫారసుల రూపములో అంతర్జాతీయ కార్మిక ప్రామాణికాలను అంతర్జాతీయ కార్మిక సంస్థ తయారుచేస్తుంది.

ప్రధానముగా అంతర్జాతీయ కార్మిక సంస్థ, కార్మిక పరిస్థితులను మెరుగు పరుస్తుంది. వీనిలో కొన్ని - పనివేళలను నియంత్రించుట, ఉద్యోగము వలన సంభవించే అనారోగ్యం, జబ్బులు, గాయాలబారినుండి కార్మికులను రక్షించుట, పిల్లలను సంరక్షించుట, వృద్ధులు, గాయపడిన వారికి సహకరించుట, దేశంకాని వేరే దేశాలలో వున్న కార్మికుల ప్రయోజనాలనుకాపాడుట, కార్మికులకు సాంఘిక భద్రత కల్పించుట.

అంతర్జాతీయ కార్మిక సంస్థ,ఈక్రింది ప్రధాన రంగాలలో సాంకేతిక సహకారం అందిస్తోంది.

- వృత్తిపర విషయాలలో శిక్షణ, పునరావాస కల్పన
- ఉపాధికల్పనా విధానం
- కార్మిక పాలన
- కార్మిక చట్టాలు, పారిశ్రామిక సంబంధాలు
- పనిచేయు పరిస్థితులు
- నిర్వహణాభివృద్ధి
- పరపతి
- సాంఘిక భద్రత
- కార్మిక గణాంకాలు
- వృత్తిపరమైన భద్రత, ఆరోగ్యం.

అంతర్జాతీయ కార్మిక సంస్థ యాజమానులకు, కార్మికులకు వేరువేరుగా సంస్థలు అభివృద్ధిపరచుటకు కృషిచేసి, ఈ సంస్థలకు శిక్షణ, సలహా సేవలు అందిస్తుంది. కార్మికులు, యాజమానులు సమభాగస్వాములుగా వారి కార్యనిర్వహణ సౌలభ్యానికి ప్రభుత్వ భాగస్వామ్యముతో, ఐక్యరాజ్యసమితి విధానంలో అంతర్జాతీయ కార్మిక సంస్థ ఒక వినూత్నమైన ముప్పేట నిర్మాణం కలిగిఉంది.

**అంతర్జాతీయ కార్మిక సంస్థ యొక్క సంస్థాగత విధానం ఏమిటి?**

అంతర్జాతీయ కార్మిక సంస్థలో అంతర్జాతీయ కార్మిక సదస్సు, ఒక మహాజన సభ , ఒక అంతర్జాతీయ కార్మిక కార్యాలయం ఉంటాయి.

అంతర్జాతీయ కార్మిక సంస్థను “అంతర్జాతీయ కార్మిక పార్లమెంటు” అని వ్యవహరిస్తారు. ఇది జెనీవాలో ప్రతి సంవత్సరం జూన్ నెలలో సమావేశమవుతుంది. ప్రతిసభ్యదేశంనుండి ఇద్దరు ప్రభుత్వ ప్రతినిధులు, ఒక యాజమానుల ప్రతినిధి, ఒక కార్మిక ప్రతినిధి ప్రాతినిధ్యం వహిస్తారు. అంతర్జాతీయ కార్మిక ప్రామాణికాలను తయారుచేసి (క్రాఫ్టెడ్), అంతర్జాతీయ కార్మిక సదస్సులో అనుసరిస్తారు, అంతర్జాతీయ కార్మిక సదస్సు, జాతీయ

స్థాయిలో అమలుపరచే కన్వెన్షనులను, సిఫార్సులను పర్యవేక్షించుచుతుంది. అంతర్జాతీయ కార్మిక సదస్సుకు కార్యక్రమమును (అజెండా) మహాజన సభ నిర్ణయిస్తుంది.

అంతర్జాతీయ కార్మిక సంస్థకు మహాజనసభ, కార్యనిర్వాహణ మండలిగా ఉంటూ, దానికి సంబంధించిన అత్యున్నత నిర్ణయాధికారములు చేస్తుంది. అంతర్జాతీయ కార్మిక ప్రామాణాల అమలును మహాజన సభ పర్యవేక్షిస్తుంది. మహాజన సభ జెనీవాలో, సాలీనా, మూడు పర్యాయములు కలసి, అంతర్జాతీయ కార్మిక సంస్థకు సంబంధించిన విధి., విధానాలపై నిర్ణయాలు తీసుకుని, దానికి సంబంధించిన కార్యక్రమం, బడ్జెట్టు నిర్ణయించి, అంతర్జాతీయ కార్మిక సదస్సుకు అనుసరించు నిమిత్తం దాఖలా పరుస్తుంది. డైరెక్టర్ జనరల్ ఎంపిక కూడా చేస్తుంది. మహాజన సభలో 28 మంది ప్రభుత్వ ప్రతినిధులు, 14 మంది యాజమాన్య ప్రతినిధులు, 14 మంది కార్మిక ప్రతినిధులతో మొత్తం 56 మంది సభ్యులు ఉంటారు. ప్రభుత్వ ప్రతినిధులలో 10 మందిని సభ్యులుగా ప్రధాన పారిశ్రామిక ప్రాధాన్యత గల సభ్యదేశాలనుండి, అంతర్జాతీయ కార్మిక సంస్థ నియమించుతుంది. ప్రస్తుతం అభివృద్ధి చెందుతున్న దేశాలైన బ్రెజిల్, చైనా, ఇండియా, మున్నగు దేశాలు వీనిలో చేర్చబడివున్నాయి. అంతర్జాతీయ కార్మిక సంస్థ ముప్పేట నిర్మాణములో యాజమానుల గ్రూపులు, కార్మిక గ్రూపులు, ప్రభుత్వ ప్రతినిధులతో సమసమానమైన భాగస్వామ్యం అంతర్గతమైఉన్నది. అంతర్జాతీయ కార్మిక సంస్థ యొక్క శాశ్వత సచివాలయం (సెక్రటేరియట్) అంతర్జాతీయ కార్మిక కార్యాలయము. ఇది అంతర్జాతీయ కార్మిక సంస్థ యొక్క అన్ని కార్యక్రమాలు చూసే కేంద్ర స్థానం. మహాజనసభ అజమాయిషీలో, డైరెక్టర్ జనరల్ నాయకత్వం క్రింద, ఈకార్యక్రమాలను తయారుచేస్తుంది. డైరెక్టర్ జనరల్ ఐదు సంవత్సరముల నియామక కాలపరిమితితో, అవసరం అయితే మరలా నియమించుకునే అవకాశముతో, ఎంపిక కాబడును. 110 దేశాలకు చెందిన 1900 మంది అధికారులను జెనీవాలోని కేంద్రకార్యాలయములో పనిచేయుటకు, ప్రపంచవ్యాప్తంగా గల 40 క్షేత్ర కార్యాలయాలలో పనిచేయుటకు, అంతర్జాతీయ కార్మిక కార్యాలయం నియమిస్తుంది.

**అంతర్జాతీయ కార్మిక సంస్థ యొక్క ముప్పేట నిర్మాణం ఏమిటి?**

నిర్ణయ సంవిధానాల కొరకు అంతర్జాతీయ కార్మిక సంస్థ, ముప్పేట విధానము లేదా త్రిదశ విధానం కలిగివుంది. ఈవిధానం ప్రభుత్వ, యాజమాన్య, కార్మిక ప్రతినిధులు వివిధరంగాలలో అన్ని కార్యక్రమాలలో సమపాదంతో కలిసివుండేలా చూస్తుంది. అంతర్జాతీయ కార్మిక సంస్థ త్రిదశ నిర్మాణములో సభ్యదేశాల ప్రభుత్వాలు, యాజమానుల, కార్మిక సంస్థలు వెన్నంటి వుండేలా చూస్తుంది. ఇద్దరు ప్రభుత్వ ప్రతినిధులు, ఒక యాజమానుల ప్రతినిధి, ఒక కార్మిక ప్రతినిధి వారి వారి సలహాదారులతో కలసి త్రిదశ భాగస్వాములను అంతర్జాతీయ కార్మిక సదస్సునకు పంపేలా అంతర్జాతీయ కార్మిక సంస్థ రాజ్యాంగములో తెలుపబడింది. జాతీయ స్థాయిలో అత్యధిక ప్రాధాన్యత గల యాజమానుల, కార్మి

కుల సంస్థలతో సంప్రదించి, ఆయా జాతీయ ప్రభుత్వాల ఆమోదంపొందిన, యాజమా న్యప్రతినిధులు, కార్మిక ప్రతినిధులను ఎంపిక చేస్తారు.

**కార్మిక వ్యవస్థను మెరుగు పరచుటకు, అంతర్జాతీయ కార్మిక సంస్థకు ఎటువంటి మా ర్గములు ఉన్నవి?**

కార్మిక పరిస్థితులను మెరుగు పరచుటకు, అంతర్జాతీయ కార్మిక సంస్థ సాధనములు, అంతర్జాతీయ కార్మిక సదస్సులో అనుసరించబడిన, అంతర్జాతీయ కార్మిక కన్వెన్షను, సిఫారుసుల రూపంలో ఉంటాయి. ప్రమాణాలలో, సాంఘిక విధానములో, అంతర్జాతీయ ంగా గుర్తింపు పొందిన సూత్రములు, ఆశయములు అన్ని పనులకు సంబంధించిన విష యాలతో పెంపొందింపబడతాయి. అంతర్జాతీయ కార్మిక సంస్థ కన్వెన్షను, అంతర్జాతీ య ఒడంబడికలుగా ఉంటాయి. అయితే వీనిని అంతర్జాతీయ కార్మిక సంస్థ సభ్యదేశాల ు ఆమోదించవలసివుంటుంది.

సిఫార్సులకు కట్టుబడి వుండనవసరంలేదు. అనేక సార్లు అదే విషయం కన్వెన్షను రూప ంలో చేపట్టబడుతూ ఉంటుంది. తద్వారా జాతీయ విధానం, కార్యక్రమం చేపట్టుటకు, వ ూర్గదర్శకాలు కల్పించుటకు వీలగును. ప్రపంచవ్యాప్తంగా పనిచేయు పరిస్థితులను, ఆచ రణయోగ్య విధానాలను స్థిరపరచు ప్రభావం కొరకు ఈరెండు మార్గాలు, ఉద్దేశించబడి నది.

**ఒక కన్వెన్షను లేదా సిఫారుసు అంతర్జాతీయ కార్మిక సంస్థ ఎలా అనుసరిస్తుంది?**

ఒక కన్వెన్షను గాని, సిఫారుసు గాని, అంతర్జాతీయ కార్మిక సదస్సులో అనుసరి ంచుటకు ముందే సాంకేతిక పరంగా, సవివరంగా, ఉండేలా నిబంధనలు తయారుచేసి, సభ్యులతో సంపూర్ణ సంప్రదింపులు చేస్తుంది. దానికి సంబంధించిన విషయాలను ప రిశీలించి నివేదికలు పంపుటకు అంతర్జాతీయ కార్మిక సదస్సు, ఒక కమిటీని నియమిం చవచ్చు. ఒక సారి నివేదిక అందేక, అంతర్జాతీయ కార్మిక సదస్సు తలపెట్టబడిన కన్వెన్ష నులను, సిఫారుసులను అనుసరించుటకు ఆలోచించును. ఒక కన్వెన్షను లేదా ఒక సి ఫారుసులోని నిబంధనలను, నకలు చేయు కమిటీకి, తుదిమూలం తయారుచేయుట కు, పంపబడుతుంది. అంతర్జాతీయ కార్మిక సంస్థ రాజ్యాంగం ఆర్టికల్ 19 ప్రకారం తుది మూలంలో ఉన్న కన్వెన్షను లేదా సిఫారుసును అంతర్జాతీయ కార్మిక సదస్సులో తుది అ ంగీకారం పొందుటకు చర్యతీసుకొనబడును. ఒక కన్వెన్షను లేదా సిఫారుసు అనుసరి ంచుటకు అంతర్జాతీయ కార్మిక సదస్సుకు హాజరు అయిన ప్రతినిధులలో మూడు వంత ుల మందిలో రెండు వంతుల మంది ఓటు వేయవలసి ఉంటుంది.

ప్రభుత్వాలు లాంఛన ప్రకారం ఆమోదం చేయుటకు గాని, అంగీకరించుటకు గ ాని, ఎటువంటి అరమరికలు లేవు. కన్వెన్షను ఆమోదం చేసే ప్రతి సభ్య దేశము తమకు సంబంధించిన కన్వెన్షను నిబంధనల అమలుకు తీసుకున్న చర్యలు, అంటే జాతీయ శాసనంపై, అంతర్జాతీయ కార్మిక కార్యాలయానికి, సాలీనా రిపోర్టు చేయడానికి అంగీక

రించాలి. సభ్యదేశాలు తాము కన్వెన్షనును  ఆమోదించని ఎడల కూడా, అట్టి సమాచా రాన్ని విధిగా రిపోర్టు చేయవలసివుంది. సిఫారుసులకు ఎంత మాత్రం చట్టపరంగా కట్టబడి ఉండనక్కరలేదు. ప్రభుత్వాలు లాంఛనంగా బద్ధులై ఉండుటకూడా ఒప్పందం కాదు. అవి కేవలం ప్రభుత్వపు సామాజిక విధానాలకు సహకరించుటకు ఉద్దేశించబడ్డాయి.

# 3. అంతర్జాతీయ కార్మిక సంస్థ - చేపలవేట సాగించు విభాగం

## చేపలవేట సాగించే విభాగంతో అంతర్జాతీయ కార్మిక సంస్థయొక్క ప్రమేయం ఏమిటి?

అంతర్జాతీయ కార్మిక సంస్థకు చేపల వేట సాగించే విభాగంలో కార్మిక పరిస్థితులను మెరుగు పరచుటకు ఆసక్తి, 1920వ సంవత్సరంలో, ఇటలీలోని జెనీవాలో నిర్వహించబడ్డ అంతర్జాతీయ కార్మిక సదస్సు 2వ మహాసభతో ప్రారంభమైనది. ఈ మహాసభలో చేపల పరిశ్రమలో పనిచేయు కాలమును, పరిమితం చేయుటకు అనుసరించబడినది. ఎక్కడైతే ఇప్పటి వరకు చేర్చబడలేదో అట్టిచోట్ల, రోజూ ఒక ఎనిమిది గంటలు లేదా వారానికి 48 గంటలు ప్రామాణికంగా లక్ష్యం ప్రతిపాదించబడినది.

దాదాపు 40 సంవత్సరముల తర్వాత, చేపల వేటకు సంబంధించిన 3 కన్వెన్షన్లు అంతర్జాతీయ కార్మిక సదస్సులో అనుసరించబడ్డాయి. అవి, 1959 కన్వెన్షను - కనీస వయోపరిమితి (చేపల వేటగాళ్ళు) (నెంబరు.112); 1959 కన్వెన్షను - వైద్య పరీక్షలు (చేపల వేటగాళ్ళు) (నెంబరు.113); 1959 కన్వెన్షను - చేపల వేటగాళ్ళ అంగీకార నిబంధనలు (నెంబరు 114).

కన్వెన్షను నెంబరు 112; వాణిజ్యపరమైన సముద్రపు చేపల వేటలు సాగించు అన్ని నౌకలకు వర్తించును. చేపలు వేటాడు నౌకలలో 15 సంవత్సరములు వయస్సు గల పిల్లలను ఉద్యోగమునకు నియమించుట నిషేధించబడినది. అయితే ఆరోగ్యంగా, శారీరక పరిస్థితులు సహకరిస్తే 14 సంవత్సరముల వయస్సుకు తక్కువ కాని వయస్సు గల పిల్లలను పనిలో పెట్టుకొనవచ్చును.

కన్వెన్షను నెంబరు 113; కూడా వాణిజ్యపరమైన సముద్రపు చేపల వేటలు సాగించు అన్ని నౌకలకు వర్తించును. అయితే సముద్రములో 3 రాత్రులకు మించి ఉండని నౌకలు మినహాయించబడినవి. ఉద్యోగములో ఉంచబడు అతను/ఆమె పనిచేయుటకు అవగాహనైనట్లు తెలుపు ధృవీకరణ పత్రమును చేపలు వేటాడు అతను/ఆమె కలిగివుండవలెనన్న అవసరం వున్నది.

కన్వెన్షను నెంబరు 114; వాణిజ్యపరమైన సముద్రపు చేపలువేట సాగించు నౌకలకు అనుసరించబడినది. అయితే ఉద్యోగ నియామక యాజమానులు, వేటగాళ్ళ ప్రతినిధులతో సంప్రదించి కొన్ని రకాల చేపల వేట నౌకలకు చట్టనిబంధనలనుండి మినహాంయింపు పొందవచ్చు. జాతీయచట్టాల పరిధిలో చేపలు వేట సాగించే నౌక యజమాని, వేటసాగించు వేటగాడు, ఇద్దరు కలసి, నిర్ణయించిన కాలమునకు, లేదా నిర్ణయములేని కాలమునకు లేదా సముద్రవేట సాగించు ఒక యానమునకు, నిబంధనల అంగీకారపత్రంపై సంతకం చేయవలసివున్నది. ఈ నిబంధనలు ఇతర విషయాలతోపాటు సముద్రపు వేట సాగించు ఒక యానమునకు, సరఫరాకాదగిన భోజన సామాగ్రి, జీతభత్యముల వివరములు, చెల్లించే విధానం, అంగీకారపత్రం ముగింపు సమయము, మున్నగు షరతులకు సంబంధించినవి.

2007 ఫిషింగ్ కన్వెన్షనులోని పనినకు ముందు, గతంలో 1966లో ఫిషింగ్ క న్వెన్షన్లు అనుసరించబడ్డాయి. అవి - 1966 కన్వెన్షను, వేటగాండ్ర యోగ్యత, ధృవపత్రం (నెంబరు 125); 1966 కన్వెన్షను - నావికల వసతి (వేటగాళ్ళు) (నెంబరు 126) పై రెండు సాధనాలు యితరవిషయాలతోబాటు, సముద్రపు దరిప్రాంతాలలో (ఇన్‌షోర్ ప్రాంతాలలో) వేట సాగించు నౌకలకు, 25 గరిష్ట రిజిష్టర్డ్ టన్నులు (జి.ఆర్.టి.) మించకుండా వున్న సముద్రవేట సాగించు నౌకలకు మినహాయింపు కల్పించబడినది. తదుపరి క న్వెన్షనులో 13.7 మీటర్ల పొడవుకు మించని నౌకలకు కూడా మినహాయింపు యివ్వ బడింది.

స్పష్టంగా ఈరెండు కన్వెన్షన్లు ముఖ్యంగా పారిశ్రామిక చేపలువేట సాగించువానికి వర్తించును.

కన్వెన్షను నెంబరు 125లో, చేపలువేట సాగించు నౌకలలో స్కిప్పర్, మేటు, లేదా ఇంజనీరుగా పనులు నిర్వర్తించు వ్యక్తుల యోగ్యతాధృవపత్రాల స్థాయిని నిర్ణయించు అధికారం, కన్వెన్షనును ఆమోదించిన సభ్యదేశాలకు ఇవ్వబడింది. అదే సమయములో కన్వెన్షను నెంబరు 126, నావికుల వసతి సదుపాయాలు సమకూర్చుటపై ఆవశ్యకత తెలుపుచున్నది. 1966 సిఫారుసు, వృత్తిపరమైన శిక్షణ, (వేటగాళ్ళు), నెంబరు 126 - వేటగాళ్లకు నౌకాయానము, చేపలవేట, చేపలువేట సాగించు నౌకల మరమ్మత్తు, నిర్వాహణ, సముద్రముపై రక్షణ మున్నగు వేర్వేరు విభాగాలలో సాధారణ శిక్షణగూర్చి ధృష్టి కేంద్రీకరించబడినది.

కొన్ని సముద్రపు కన్వెన్షన్లు, కన్వెన్షనులోని నిబంధనలు వాణిజ్యపర సముద్రపు చేపలవేట నౌకలకుకూడా వర్తిస్తాయి. ఆవిధంగా 1936 కన్వెన్షను - నౌక యజమానుల బాధ్యత (అనారోగ్యం, గాయపడిన నావికులు) (నెంబరు 55), సముద్రపు తీరంవెంబడే వేటాడే నౌకలకు తప్ప సముద్రంలో వేట సాగించే మిగిలిన నౌకలకు వర్తిస్తుంది. అలాగే 1987 - సీ ఫేరర్స్ వెల్ఫేర్ కన్వెన్షను (నెంబరు 163); కన్వెన్షను 1987 - ఆరోగ్య రక్షణ, వైద్య సంబంధ జాగ్రత్త (సీ ఫేరర్స్) (నెంబరు 164); సాంఘిక భద్రత (సీ ఫేరర్స్) కన్వెన్షను (సంస్కరింపబడిన) 1987 (నెంబరు 165); స్వదేశమునకు తిరిగి పంపు సీ ఫేరర్స్ కన్వెన్షను (సంస్కరింపబడిన) 1987 (నెంబరు 166); కార్మికుల తనిఖీలు ( సీ ఫేరర్స్) కన్వెన్షను, 1996 (నెంబరు 178); సీ ఫేరర్స్ నియామకము, ఏర్పాటు కన్వెన్షను, 1996 (నెంబరు 179); సీ ఫేరర్స్ పనిచేయు సమయము, ఓడలను నడుపుట క న్వెన్షను, 1996, (నెంబరు 180); కూడా వాణిజ్యపర సముద్రపు చేపలు వేట సాగించు నౌకలకు అన్వయించగలదు. **సముద్రపు చేపల వేటలో కొత్త కార్మిక ప్రామాణికములన ు అభివృద్ధిచేయుటలో అంతర్జాతీయ కార్మిక సంస్థ ఏమిచేయగలిగింది?**

మార్చి 2002లో అంతర్జాతీయ కార్మిక సంస్థ మహాజన సభ, తన 283వ సమావేశంలో అంతర్జాతీయ కార్మిక సదస్సు ఎజెండాలో, చేపల వేట విభాగానికి సంబంధించి

న ఒక విషయమును పెట్టినది. ఇది గ్రహించదగ్గ ప్రామాణికము అంటే ఒక కన్వెన్షను అనుబంధంగా ఒక సిఫారుసు చేర్చబడినది. ఈ కొత్త ప్రామాణికం గతంలో అంతర్జాతీయ ం కార్మిక సంస్థకు ఉన్న ఏడు సాధనాలలో ఆరింటిని సంస్కరించుటకు ఉద్దేశించబడిం ది. ఇందు వేటగాళ్ళ యోగ్యత ధృవపత్రపు కన్వెన్షను, 1966ను చేర్చలేదు. ఉద్యోగ నిర్వా హణలో భద్రత, ఆరోగ్యం, సాంఘీక భద్రత మున్నగు కొత్త విషయాలను సముద్రపు చేపల వేటలుచేయు నౌకలలో పనిచేయువారికి సంబంధించినవికూడా చేపట్టబడ్డాయి.

ఫిషింగ్ కన్వెన్షను 2007లో పని (సి.188) కి, ఫిష్షింగ్ సిఫారుసు, పని 200 7 (ఆర్.199)ని అనుబంధంగా చేర్చబడింది. ఇది 2007, జూన్‌లో, జెనీవాలో జరిగిన, 96వ సమావేశంలో అనుసరించబడింది. చేపల వేటకు సంబంధించిన విభాగానికి చె ందిన ప్రతిపాదిత కన్వెన్షను, సిఫారుసులను అంతర్జాతీయ కార్మిక సదస్సు ఏర్పాటు చే సిన కమిటీ, 2004, 2005 సంవత్సరములలో రెండు వేర్వేరు సమావేశాలలో తయారు చేసినది. వానితో సహా సభ్యదేశాలు, యాజమానుల గ్రూపులు, ప్రతిపాదించిన అంశాల ను చేపల వేటకు సంబంధించిన విభాగపు అంతర్జాతీయ కార్మిక సదస్సు కమిటీ 200 7లో సదరు మూలమునకు చేర్చబడ్డాయి. అంతర్జాతీయ కార్మిక సంస్థలో రిజిష్టర్డ్ కాబ డ్డ 10 సభ్యదేశాలలో 8 కోస్తా దేశాలు, ఆమోదించిన తేదీనుండి, 12 నెలలో ఫిష్షింగ్ క న్వెన్షను 2007 పని అమలుకు వస్తుంది.

# 4. ఫిషింగ్ కన్వెన్షను 2007లోని పని

**2007 ఫిష్షింగ్ కన్వెన్షను పనిలోని ప్రత్యేకత ఏమిటి?**

అంతర్జాతీయ కార్మిక సంస్థచే, చేపలుపట్టే కార్మిక ప్రామాణికములు, గతంలో అనుసరిం చేనప్పటినుండి 40 సంవత్సరముల పైబడినప్పటికీ, గత కన్వెన్షనుల ఆమోదపు స్థాయి చాలా తక్కువగా ఉంది. ఇంతే కాకుండా పాత సాధనాలకు, ప్రస్తుత పరిస్థితులు ఎంతవ ాత్రం సంబంధంలేదు. కనుక అవి మారుతున్న చేపలవేట, ప్రస్తుత పరిస్థితులకు అనుక ాలంగా మెరుగుపరచబడ్డాయి. గతంలో వాణిజ్యపర చేపలవేటకు కూడా అన్వయించే సముద్రపు కన్వెన్షనులు, సముద్రపు కార్మిక కన్వెన్షను 2006ను అనుసరించుటవలన ప్రస్తుత సముద్రపు వేటతో సంబంధం కోల్పోయినవి. ఎందువలననగా, ఈ2006 కన్వెన ్షనులో ప్రస్తుతం అమలులో వున్న కన్వెన్షను సంస్కరించినప్పుడు, దీనిపరిధినుండి చేప లవేట సాగించు నౌకలు తొలగింపబడ్డాయి. చేపలవేట కార్మికుల ప్రమాణములు, ఫిషిం గ్ కన్వెన్షను 2007, పనినందు సంస్కరింపబడ్డాయి. చేపలవేటలు సాగించు నౌకలకు వర్తించు సముద్రపు కన్వెన్షనులను మెరుగుపరచి, బలోపేతం చేయుటకు అవసరమై న ప్రొవిజనులు ఇందులో చేర్చబడ్డాయి. అలా చేపల వేటలు సాగించు విభాగంలోగత న ాలుగు దశాబ్దాలుగా వచ్చిన మార్పులను ప్రతిబంబించుటకు, సముద్రపు కార్మిక కన్వెన్ష ను 2006 పరిధినుండి, చేపలవేటలు సాగించు నౌకలను తప్పించుటవలన ఏర్పడిన అ గాధం పూడ్చబడింది. ప్రస్తుత ఆర్ధిక పరిస్థితులు, ప్రపంచీకరణ వలన, అభివృద్ధిచెందుతు న్న దేశాలకు చెందిన, చేపలువేటలు సాగించు నౌకలు, తమ జాతీయ జలవనరులలో మాత్రమే కాకుండా సుదూర సముద్రప్రాంతాలలోను, యితర దేశాలకు చెందిన జలవన రులలోను వేట సాగిస్తున్నాయి. అభివృద్ధిచెందుతున్న దేశాలలోని వేటగాళ్లకు, పారిశ్రామిక దేశాలకు చెందిన చేపలవేటలు సాగించు నౌకలలో ఊహకందని రీతులలో, ఉద్యోగా వకాశాలు పెంపొందినవి. ఇట్టి పరిస్థితులలో, కన్వెన్షను 2007లోని పనులు, చేపలవేట లు సాగించు కార్మిక వ్యవస్థకు అర్ధవంతంగా వినియోగించుకునే సాధనంగా ఉపయో గపడుతుంది. అంతర్జాతీయ కార్మిక సంస్థ చేపల వేటను 'ఇతర వృత్తులతో పోలిస్తే ఒక అపాయకరమైన వృత్తిగా' గుర్తించుటవలన చేపలవేటలు సాగించు నౌకలపై పనిచేయు వారు జీవనము, ఇతర పరిస్థితులను, మెరుగుపరచవలసిన అవసరాన్ని గుర్తించింది.

అంతర్జాతీయ కార్మిక సంస్థ సాధనాలలో చేపలవేటకు సంబంధించిన ఫిష్షింగ్ కన్వెన్షను 2007, చరిత్రలోనే మొట్టమొదటిది. ఎందువలననగా జీవనాధార చేపలవేట లు, వినోదపు చేపలవేట మినహాయించి, అన్ని రకాల ఇతర చేపల వేటలకు - నదులలో , సరస్సులలో లేదా కాలువలలో కూడా ఈకన్వెన్షను ద్వారా అవకాశాలు కల్పించబడ్డాం యి. ప్రధానంగా వీనిపరిధిలో సన్నకారు మత్యకారులతోసహా, సముద్రపు చేపల వేటలు, భ ూఅంతర్భాగ జలవనరులలోని చేపలు వేటలను చేర్చడంద్వారా, అంతర్జాతీయ కార్మిక స ంస్థచే మొట్టమొదటి సారిగా చేపల వేటలకు కల్పించిన సాధనము. భారీస్థాయిలోను, స

న్నకారు స్థాయిలోను వేటసాగించు నౌకలకు, రెండింటికి, డెక్కువున్నా లేకున్నా, అట్టి నౌక లపై పనిచేసే వేటగాళ్లకు ఈకన్వెన్షను వర్తిస్తుంది.

**ఫిష్షింగ్ కన్వెన్షను 2007 పనిలో ముఖ్యావసరాలు ఏమిటి?**

2007 ఫిష్షింగ్ కన్వెన్షను, పనిని ఆమోదించిన దేశాలు తగిన విధంగా సురక్షితంగా చేపలు వేట సాగించునౌకలు నడపుటకు సక్రమ నౌకాయానము, నిర్వహణపై కావలిసిన సూచనలు ఇవ్వవలసివుంది. అంతర్జాతీయ కార్మిక సంస్థ సభ్య దేశాలు ఈక్రింది విషయాల ప్రామాణికములను అభివృద్ధిపరచుకొనవలసివున్నది.

**చేపలవేటలు సాగించు నౌకలపై పనిచేయుటకు కనీస అవసరాలు:**

■ ఆరోగ్యం, భద్రత లేదా యువకుల నైతిక విలువలకు భంగం వాటిల్లకుండా చేపలవేటలు సాగించు నౌకలపై పనిచేయుటకు కనీస వయోపరిమితులు నిర్ణయించాలి.

■ చేపలవేట సాగించు నౌకలపై పనిచేయువేటగాళ్ళు యుక్తంగా వున్నట్లు ధృవపరచుటకు వైద్య పరీక్షలు

**సేవలందించుటకు నిబంధనలు**

■ చేపలవేటలు సాగించు నౌకల సక్రమ నౌకాయానము, నడపుటలోసక్రమ నిర్వహణ

■ వేటగాళ్ళ రక్షణ, ఆరోగ్యం, జవాబుదారీగా వుండేలా చేపలవేటలు సాగించు నౌకలపై పనిచేస్తున్న వేటగాళ్ళకు విశ్రాంతి.

■ చేపలవేటలు సాగించు నౌకలపై వున్న వారి జాబితాను నౌకలోవుంచుకొనుట, నౌక సముద్రయానానికి బయలుదేరేముందు సదరు జాబితా నకలును అధికారులకు దాఖలాచేయుట

■ చేపల వేటలు సాగించు నౌకలపైనున్న వేటగాళ్ళకు యుక్తమైన పని, జీవన పరిస్థితులకు జవాబుదారీగా వుండేలా, కనీస వివరాలతో, వేటగాళ్ళ పనికి సంబంధించిన అంగీకారపత్రాల తయారీ.

■ ఒక విదేశీరేవునుండి స్వదేశానికి పంపుటకు వేటగాళ్ళకు యోగ్యతను కలుగజేయుట

■ వేటగాళ్ళ కొత్త నియామకాలు, ఇతర ఉద్యోగ ఏర్పాట్లు

■ వేటగాళ్ళకు సక్రమముగా జీతభత్యములు చెల్లించుటకు అనుసరించు విధానాలు.

**వసతి - ఆహార సదుపాయాలు**

■ చేపల వేటలు సాగించు నౌకలపై వసతి, భోజన సదుపాయాలు, మంచినీళ్ల సరఫరా మున్నగునవి ఏర్పాటు

**వైద్య సంబంధభద్రత, ఆరోగ్య రక్షణ, సాంఘిక భద్రత**

■ వైద్య సంబంధ భద్రత - ఒడ్డుపై (దరిన) వైద్యంపొందే హక్కు; తీవ్రమైన గాయాలు, అనారోగ్య పరిస్థితులలో, సకాలములో ఒడ్డుకు చేరగల హక్కు

■ చేపలవేటలు సాగించు నౌకలపై వృత్తిపర ప్రమాదములు,జబ్బులు, పనికి సంబంధించిన అపాయములను అరికట్టుట, అపాయముయొక్క మూల్యాంకనము కనిపెట్టి నిర్వహించుటతో,

■ వేర్వేరు వలల వాడుక, వానితో వేటాడు పద్ధతులలో అవగాహన కల్పించుటకు వేటగాళ్లకు శిక్షణ

■ చేపల వేటలు సాగించు నౌకలలోని ప్రమాదముల సమాచారములను పంపుట, శోధన జరుపుట

■ ఇతర కార్మికులకు వర్తించు నిబంధనలకు తక్కువ కాకుండా, సామాజిక రక్షణ భద్రతా కార్యక్రమము, వేటగాళ్లకు, వారిపై ఆధారపడిన వారికి వర్తింపచేయుట. అందరు వేటగాళ్ళు సామాజిక రక్షణ - భద్రత పొందేలా, సామాజిక భద్రత హక్కులు నిర్వహించేలా ఏర్పాటుచేయాలి.

■ పనికి సంబంధించిన రుగ్మతలు, గాయాలు, మరణాలనుండి రక్షణ, వేటగాళ్ల ఆరోగ్య రక్షణ, వైద్య సంబంద భద్రతలకు, చేపల వేటలు సాగించు నౌకల యాజమానులను బాధ్యులుగా చేసేలా చూడటం.

**కన్వెన్షనుపై విధేయత, నిర్బంధ అమలు**

■ నౌకల వ్యాపార పరిధిలోని కన్వెన్షనులోని అవసరాలను, జవాబుదారీగా అదుపుచేసత్తా అమలుపరచు సక్రమమైన ఒక విధానాన్ని ఏర్పరచాలి.

పైన తెలిపిన ప్రొవిజన్‌లు :- (అ) 24 మీటర్ల అంతకన్నా ఎక్కువ పొడవువున్న చేపల వేటలు సాగించు నౌకలకు, (ఆ) సాధారణముగా సముద్రముపై 7 రోజులకన్నా ఎక్కువ రోజులు వుండి, చేపల వేటలు సాగించు నౌకలు, లేదా (ఇ) దూరసముద్రాలలో చేపల వేటలు సాగించు నౌకలకు వర్తించును. జాతీయ ప్రభుత్వాలు, కన్వెన్షను ఆశయాలనుంచి మినహాయించని, చేపల వేటలు సాగించు అన్ని రకాల నౌకలకు, అందు ఉద్యోగము చేయు వారందరికి ఈప్రొవిజనులు వర్తిస్తాయి.

**కన్వెన్షను లక్ష్యాలను సాధించుటకు ప్రత్యేకతలు ఏమి?**

కన్వెన్షనులో 9 భాగములు, 3 అనుబంధాలతో, 54 నిబంధనలు వున్నాయి. మొదటి బాగము నిర్వచనములు (నిబంధన.1), ఆశయము (ని.2,3,4,5) లకు సంబంధించినది. 2వ భాగము సాధారణ విధులు, అనగా ఆచరణ (ని.6) కు సంబంధించినది. నాధికారిత, సమన్వయము (ని.7), చేపల వేట సాగించు నౌకల యాజమానులు, స్కిప్పర్లు, వేటగాళ్ల బాధ్యతలు (ని.8) తెలియజేస్తుంది. భాగం 3, చేపల వేట సాగించు నౌకలలో పనిచేయుటకు యోగ్యమైన కనీస యోగ్యతలు అంటే కనీస వయస్సు (ని.9); వైద్య పరీక్ష (ని.10,11,12) లకు సంబంధించినది. 4వ భాగము ఉద్యోగ నియామక నిబంధనలు, 5వ భాగము వసతి, భోజన సదుపాయాలగురించి (ని.25 నుండి 28) తెలుపుతుంది. 6వ భాగము వైద్య భద్రత, ఆరోగ్య రక్షణ, సాంఘిక భద్రతగూర్చి 4వ భాగంనుండి 6వ

భాగం వరకువున్న భాగాలు కన్వెన్షనులోనే అతిపెద్ద భాగాలు. 4వ భాగంలో నిర్వహణ, విశ్రాంతి సమయము చేర్చబడ్డాయి. (ని.13,14), సిబ్బంది జాబితా (ని.15), వేటగాళ్ళ పనికి సంబంధించిన అంగీకారపత్రం (ని.16,17,18,19,20), స్వదేశమునకు తిప్పి పంపించుట (ని.21); కొత్త నియామకాలు, ఉద్యోగపు ఏర్పాట్లు, (ని.22); వేటగాళ్ళ చెల్లింపులు (ని.23,24), 6వ భాగములో చేర్చబడ్డవి - వైద్య భద్రత (ని.29,30); పనినిర్వహణలో భద్రత, ఆరోగ్యం, ప్రమాదముల నరికట్టుట (ని.31 నుండి 33), సాంఘిక రక్షణ (ని.34 నుండి 37); పనివల్ల వచ్చే రుగ్మతలు, గాయాలు, మరణాలనుండి రక్షణ (ని.38,39)

7వ భాగం కన్వెన్షనుపై విధేయత - నిర్బంధ అమలు (ని.40 నుండి 44 వరకు సంబంధించినది.) 8వ భాగము సవరణలకు సంబంధించిన అనుబంధం - I (పరిమాణములో సమతుల్యం), II (వేటగాళ్ళ పనికి సంబంధించిన అంగీకారపత్రం), III (చేపల వేటలు సాగించు నౌకలలో వసతి). 9వ భాగములో అంతిమ ప్రొవిజనులు.

**ఫిష్షింగ్ కన్వెన్షను 2007 పని స్వభావం ఏమిటి?**

ఫిష్షింగ్ కన్వెన్షను 2007 పని రెండంచల నిర్మితం. ఒక వైపు నియమోల్లంఘనకు ప్రామాణికం - (1) 24 మీటర్లు అంతకన్నా ఎక్కువ పొడవైన నౌకలకు, (2) 7 రోజుల వ్యవధికన్నా ఎక్కువ రోజులు సముద్రములో ఉండే నౌకలకు, లేదా (3) తీరంనుండి 200 నాటికల మైళ్ల దూరంనుంచి నౌకాయానము చేయు నౌకలకు, లేదా (4) కాంటినెంటల్ షెల్ఫ్ బాహ్య అంచులు దాటి నౌకాయానము చేయు నౌకలకు (5) అట్టి నౌకలపై పనిచేయు వేటగాండ్రకు 2వ వైపు, కన్వెన్షను పరిధికనుగుణంగా ప్రకటించబడిన చేపల వేట సాగించే ఇతర నౌకలకు, ఆనౌకలపై పనిచేసే వేటగాండ్ర విషయములో, సరళీకృత ప్రామాణికం కలిగివుంది. కన్వెన్షనులోని ప్రొవిజన్లు అమలుకు శాసనాలు, క్రమబద్ధీకరణలు, ఇతర చర్యలు అనుసరించుటకు, సభ్యదేశాల విచక్షణకు విడువబడినది. చేపల వేట కార్మికుల ప్రామాణికాల లబ్ధిపొందే, సాంప్రదాయ సన్నకారు నౌకలతోపాటు, చేపలు వేటలు సాగించు వేర్వేరు నౌకల విషయములో సిఫార్సులుకూడా సభ్యదేశాలు నిర్ణయించవలసివుంది. మరియు కన్వెన్షనులోని కొన్ని ప్రొవి జన్లలో, చేపలవేట సాగించే కొన్ని రకాల నౌకల విషయములో, "సదా అనుసరించు" ప్రొవిజన్లు ఉన్నాయి.

**"సదా అనుసరించు" విధానము అనగా నేమి?**

సదా అనుసరించు భావన గూర్చి వివరించబడకపోయినప్పటికి, కొన్ని కన్వెన్షనులలో గుర్తించి, ప్రొవిజనులను భవిష్యత్తులో ఎక్కువకాలం, దేశాలలో అమలుపరచుటకు అనుమతి అవకాశము కలదని భావించవచ్చు. కన్వెన్షనులోని ప్రొవిజన్లు ఈక్రింది రకాల నౌకల విషయములో "సదా అనుసరించు" టకు అవకాశము కల్పించబడినది.

1. 24 మీటర్ల కన్నా తక్కువ పొడవు గల నౌకలు

2. తరచు 7 రోజులు కన్నా తక్కువఅంటే, తక్కువ రోజులు సముద్రయానముచేయు నౌకలు, మరియు లేదా 3. ఒడ్డునుండి దూర జలవనరులలో చేపల వేటలు సాగించు నౌ

కలు, ఈనౌకలపై వేట సాగించు వేటగాండ్రు ఈసదా అనుసరించు సరళీకృత విధానవ
ు, ఈక్రింది సందర్భాలలో అవసరాన్ని బట్టి ఉపయోగించుకొనవచ్చు.

■ పై తెలిపిన 3 రకాల నౌకలు, మరియు 7 రోజుల కాన్నా తక్కు రోజులు సముద్రములో వుండి చేపల వేట సాగించు 24 మీటర్లు అంతకన్నా ఎక్కువ పొడవుగల నౌకలమీద వేటగాండ్రు, ఆరోగ్యపరంగా యోగ్యులుగా తెలుపు వైద్య సంబంధమైన ధృవపత్రం కలిగివుండుట.

■ చేపల వేట సాగించు నౌకలపై సిబ్బందిని తెలుపు జాబితా కలిగివుండుట

■ నౌకలపై యుక్తమైన పని, జీవన పరిస్థితుల కల్పనకు జవాబుదారీగా వుండేలా తయారుచేసిన అంగీకార పత్రంపై నౌక యాజమాన్యం, వేటగాడు సంతకం పెట్టేలా యాజమానులు చర్యలు తీసుకునేలా

■ వేటగాళ్ల భాగస్వామ్యంతో అపాయకర పరిస్థితులపై మూల్యాంకనము.

■ పనికి సంబంధించిన రుగ్మతలు, గాయాలు, మరణాలనుండి రక్షణ, వైద్య సంబంధ విషయాలలో అంతర్జాతీయ కార్మిక సంస్థ సభ్యులు, వేటగాళ్లకు రక్షణ కల్పించాలి. దీనికొరకు ఉద్యోగ నిర్వహణలో సంభవించు అపాయములవల్ల కలిగే గాయాలు, రుగ్మతలకు నౌక యాజమాని బాధ్యతగా ఉండేలా ఒక విధానంద్వారా నష్టపరిహారం ఇప్పించుట, నిర్బంధ జీవితభీమా, కార్మిక నష్టపరిహారం, ఇతర పధకాల ద్వారా వచ్చేలా చూడాలి.

సదా అనుసరించు విధానము, పైన తెలిపిన మూడు రకాల చేపలవేట సాగించు నౌకల యాజమానులకు ప్రముఖంగా లబ్ధికలిగిస్తుంది. 2007 ఫిష్షింగ్ కన్వెన్షను పని ఆమోదించినదేశాలకు, కన్వెన్షనులోని ప్రొవిజన్లు ఎక్కువ కాలం, ఆచరించేలా అనుమతిస్తుంది. అటువంటి విధానాలవల్ల కన్వెన్షను విరివిగా అమలుపరచుటకు అవకాశం కల్పిస్తుంది. ఎందువల్లననగా కొన్ని దేశాలలో కన్వెన్షను అమలుకు అడ్డంకిగా వున్న మౌలిక, సంస్థాగత అంతరాలను, ఈప్రొవిజన్ల ద్వారా తీర్చుటకు వీలుంటుంది కనుక.

# 5. వృత్తిపర సన్నకారు చేపల వేటలు

**సన్నకారు చేపల వేటలలో ఉన్న కార్మికుల ప్రామాణికములపై ఎందుకు ప్రాముఖ్యత ఇవ్వ వలసి ఉన్నది?**

మత్స్యపరిశ్రమలో 1960 సంవత్సరమునుండి సాంకేతిక అభివృద్ధివలన, చేపలవే టలు సాగించు నౌకలు, వేటాడు పద్ధతుల యాంత్రికరణ జరుపుటవలన పరిశ్రమ విస్తరణ కు అవకాశం కలిగింది. దీనివలన సన్నకారు వృత్తిపరమైన చేపల వేట సాగించు నౌకల వేటాడే పరిధికూడా విస్తరించబడింది. తద్వారా సన్నకారు చేపల వేటలు సాగించు నౌ కలపై పని, జీవన పరిస్థితులలో చాలా మార్పులు వచ్చినవి. లేదా మార్పులకు అవకాశం కల్పించింది. 1970 సంవత్సరములో తీరప్రాంత దేశాలు 200 నాటికల్ మైళ్ల ప్రత్యేక వా ణిజ్య మండలి లేదా ప్రత్యేక చేపలుపట్టు మండలుల ప్రకటన చేయుట, నౌకాయానము, చేపలవేటలోని సాంకేతికాభివృద్ధివలన తీరప్రాంత రాష్ట్రాలులోని ప్రత్యేక వాణిజ్యమండలి/ ప్రత్యేక చేపలుపట్టు మండలులలో భారీ తరహా నౌకలు, సన్నకారు నౌకలు ఈరెండింటి చేపల వేటకు అవకాశాలు ఊహించని స్థాయిలో పెరిగినవి. భారీ తరహా చేపల వేట సా గించు నౌకలతో సమానంగా, సన్నకారు చేపల వేటలు సాగించు నౌకలుకూడా వానిపై పని, జీవన పరిస్థితుల ఆవశ్యకతను నిర్లక్ష్యపరిచి, తమకు అందుబాటులో ఉన్న నౌకాయ ాన సదుపాయాలతో చాలా దూరప్రాంతలకు రోజుల తరబడి వేటాడుటకు సన్నద్ధం అవు తున్నవి. 24 మీటర్ల కన్నా తక్కువ పొడవు ఉన్న నౌకలలోని వేటపద్ధతులలో, ప్రస్ఫుటమై న యజమాని, కార్మికుల ఏర్పాట్లు కనబడుతున్నవి. అందువలన కొన్ని రకాల వేట పద్ధతు లు ప్రారిశ్రామిక తరహా ఉత్పత్తివైపు ఆకర్షింపబడుతున్నాయి. సన్నకారు వేటలలోని కార్మిక పరిస్థితులను, ముఖ్యంగా అభివృద్ధిచెందుతున్న ఎక్కువ దేశాలలోని మత్స్యపరిశ్రమను, ఫిష్షింగ్ కన్వెన్షను 2007 పని సరిదిద్దగలదు. ప్రపంచ వ్యాప్తంగా చేపల వేటలలోని పని పరిస్థితులు, జీవన పరిస్థితులు, సన్నకారువేట పరిస్థితులనుకూడా కలుపుకుని, సం స్కరించుటకు ఒక శాసనపరమైన ఏర్పాటు అవసరమున్నది.

**ఫిష్షింగ్ కనక్షన్ 2007 పనివలన వృత్తిపరమైన సన్నకారు మత్స్యకారులు, చేపల వేటలు సాగించు నౌకలు ఎలా లబ్ధిపొందుతారు?**

ఫిష్షింగ్ కన్వెన్షను 2007 పని, భారీతరహా లేదా సన్నకారులేదా వృత్తిపరమైన వేటగాళ్ళు లేదా చేపలు వేటలు సాగించు నౌకలకు స్పష్టమైన సంబంధం కల్పించనప్పటి కి దీనిపరిధి - మినహాయింపులు, రాయితీలు, తొలగింపులు మున్నగు వాని విషయంల ో, అన్ని రకముల వేట పద్ధతులకు సంబంధం కలిగియున్నది. కన్వెన్షన్‌లోని ప్రొవిజన్లు స న్నకారు చేపల వేటలు సాగించు నౌకలకు పటిష్టంగా లబ్ధి కల్పిస్తాయి. అందు కొన్ని వివ రాలు.

- కనీస వయో ప్రామాణికం
- వైద్య సంబంధ పరీక్షలు
- సిబ్బంది వివరాల జాబితా

■ సక్రమ విశ్రాంతి వేళలు
■ పనికి సంబంధించిన అంగీకార పత్రము
■ సక్రమ చెల్లింపులు
■ చేపల వేటలు సాగించు నౌకలపై వసతి, భోజన, మంచినీటి సదుపాయాలు
■ వైద్య సంబంధమైన సామాగ్రి, వాని సరఫరాలు - నౌకపైనున్న ఒక వేటగానికి ప్రథమ చికిత్సనందు శిక్షణయిచ్చి లేదా అర్హతపొందే విషయంకూడా కలుపుకుని.
■ ఒడ్డుపై వైద్య చికిత్సపొందే హక్కు
■ చేపల వేట సాగించు నౌకలలో వృత్తిపరమైన ప్రమాదాలు, జబ్బులు, పనికి సంబంధించిన ప్రమాదాలను అరికట్టుట.
■ వివిధ రకాల చేపల వేటాడు వలలను ఉపయోగించుటలో వేటగాళ్లకు శిక్షణ.
■ చేపల వేటలు సాగించే నౌకలపై ప్రమాదాలను రిపోర్టుచేయుట, పరిశోధించుట.
■ ఆరోగ్య రక్షణ, వైద్య సంబందమైన భద్రత
■ సాంఘిక భద్రత

కన్వెన్షన్ పరిధిలోనికి ఒక రకమైన వేటను తీసుకువచ్చారా లేదా అనేదానిపై ఆధారపడి పైప్రొవిజన్లలలో లబ్ధిపొందే వృత్తిపరమైన సన్నకారు చేపల వేటలు ఉంటాయి. ఈ కన్వెన్షను వలన లబ్ధిపొందే సన్నకారు రకాలను జాతీయ స్థాయిలో నిర్ణయించవలసివుంటుంది.

**ఫిష్షింగ్ కన్వెన్షను 2007 పని అన్ని రకాల వేటగాళ్లకు, చేపల వేటలు సాగించు నౌకలకు వర్తిస్తుందా?**

ఫిష్షింగ్ కన్వెన్షను 2007 పనిలో “వేటగాడు” అను పదమునకు అర్థం - ఏదైనా చేపలు వేటాడే ఉద్యోగంలో ఉన్న ప్రతి వ్యక్తి లేదా ఏస్థాయిలో ఉన్నప్పటికీ లేదా పనిచేయుచున్నటువంటి వ్యక్తి, నౌకపై జీతం పొందుతున్న వ్యక్తి లేదా చేపల పట్టుబడులలో వాటా పొందుతూ పనిచేయుచున్న వ్యక్తి లేదా స్వయం ఉపాధి కల్పించుకున్న వ్యక్తి, అలా కన్వెన్షను పరిధిలోకి చేరు ఇతరులలో చేపల వేట సాగించు నౌకలలో పనిచేయు వేటగాడు మాత్రమే కాకుండా, చేపలను చక్కబెట్టు కార్మికుడుకూడా చేరును. భూఅంతర్గత (ఇన్ల్యాండ్) జలాలలో చేపలు వేట సాగించువారు కన్వెన్షన్లలో కొన్ని రకాల వేటగాళ్లు కూడా ప్రొవిజన్ల పరిధినుండి తప్పించబడ్డారు. అలాగే సముద్ర వేటలో నిమగ్నమైన వేటాడు నౌక పొడవును బట్టి, అది వేటాడు కాలపరిమితి, వేటాడే ప్రాంతాన్ని, వేటాడే వేటపద్ధతుల ఆధారంగా కొన్ని రకాల వేటసాగించు నౌకలు కూడా ప్రొవిజన్ల పరిధినుండి తప్పించబడ్డాయి. ఒక నౌక 7 రోజులకు మించి సముద్రంలో వేట సాగించినపుడును, 200 నాటికల్ మైళ్ళు లేదా కాంటినెంటల్ షెల్ఫు బాహ్యఅంచు దాటి వేట సాగించినను, అట్టినౌక 24 మీటర్ల కన్నా తక్కువ పొడవు ఉన్నప్పటికి, అట్టి మినహాయింపులు పొందుటకు అవకాశంలేదు.

**దరినుండి వేటాడే కార్యక్రమాలలోని వేటగాళ్ళకు ఫిష్షింగ్ కన్వెన్షన్ 2007 పని ఎలా ఉపయోగపడుతుంది?**

దరినుండి వేటాడు లేదా సాధారణంగా నౌక లేకుండా వేటాడు వేటగాళ్ళు అంటే డైవర్సు, అలివి వలలు లాగువారు, సముద్రపునాచు సేకరించేవారు, ఇసురు వలలువాడే వ్యక్తు లు, ఒడ్డునుండి వేటాడే ఇతర వలల వాళ్ళు, పోటు, పాటుకు మునిగే ప్రాంతాలలో వేటాడే వాళ్ళు, వారు పూర్తి కాలంపని చేస్తున్నప్పటికి, యజమానులయినప్పటికి, కార్మికులయిన ప్పటికి, వీరందరిని ఫిష్షింగ్ కన్వెన్షను 2007 పనిలో, వేటగాడు అను పదంనుండి తొ లగింపబడ్డారు.

**షిష్షింగ్ కన్వెన్షన్ 2007 పనిలో లబ్ధిపొందే వేటాగాళ్ళవలె, ఒడ్డునుండి వేటాడే వేటగా ళ్ళు లబ్ధిపొందుటకు వేటగాళ్ళు, పౌరసంఘ సంస్థలు ఏమిచేయాలి?**

నౌకలేకుండా వేటాడే పూర్తి కాలపరిమితి గల వేటగాళ్ళు, అంటే డైవర్స్, నత్తగుల్లల ు ఏరువారు, అలివివలలు వేటాడే వారు, చేపలు పట్టు కార్యక్రమముల వంటి పనులలో నిమగ్నమైనవారు, ముఖ్యంగా ఇటువంటి కార్యక్రమములలో ప్రముఖంగా కనిపించే ఆడ వారు, ఫిష్షింగ్ కన్వెన్షన్2007 పనికి సంబంధించిన ప్రొవిజన్ల ద్వారా లబ్ధిపొందాలం టే, ప్రభుత్వ దృష్టిని ఆకర్షించుటకు ఉద్యమములు చేపట్టాలి. ఉద్యమము చేపట్టుటకు క ొన్ని కనీస అవసరాలు - 1) సాహసమైన పనులు (డైవింగ్, సముద్రపు అంచున అలివి వల లాగుట, తీవ్రంగావున్న పోటు, పాటు ముంపు ప్రాంతాలలో పని, నత్తగుల్లలు ఏరుట, 2) పనిచేయు పరిస్థితులు (పనిచేయటానికి సంబంధించిన అంగీకారపత్రం లేదా చె ల్లించు పద్ధతులు), 3) వృత్తి పరమైన భద్రత మరియు ఆరోగ్య రక్షణ, 4) వైద్య సంబంద భద్రత మరియు సాంఘిక భద్రత మున్నగువాని విషయాలలోకూడా, ఒడ్డునుండి వేట సాగించు వేటగాళ్ళకూడా వారిపని, జీవన పరిస్థితులు మెరుగు పర్చుటకు సహకరించ గలవు.

# 6. ముందుకు మార్గము

**సభ్యదేశాలు ఫిష్షింగ్ కన్వెన్షన్ 2007 పని, అనుసరించుటకు, ఆమోదించుటకు చేప ట్టవలసిన పనులు ఏమిటి?**

ఫిష్షింగ్ కన్వెన్షన్ 2007 పని ఆమోదించు దేశాలు, ఎందువలన కొన్ని రకాల వేటగాళ్ళు, చేపల వేటలు సాగించు నౌకలు కన్వెన్షన్ పరిధినుండి తప్పించబడ్డారో తెలు పు సమాచార నివేదికను, అంతర్జాతీయ కార్మిక సంస్థకు పంపాలి. తొలగింపబడిన తర గతుల వారికి సమాన రక్షణ కల్పించుటకు, ఎటువంటి చర్యలు చేపట్టబడ్డాయోకూడా తెలపాలి. చేపలవేట సాగించు నౌకలు సురక్షితమైన నౌకాయానము, నిర్వహణకు మ రియు వేటగాళ్ల రక్షణ, ఆరోగ్య విషయాలలో చేపట్టిన విషయాలనుగూర్చి కూడా తెలియ ఎపరచవలసివుంది. ఇతర విషయాలతోపాటు ఈక్రింది వానిపైకూడా ప్రామాణాభివృద్ధి చే యవలసిన అవసరం ఉంది.

■ వేటగాళ్ల రక్షణ, ఆరోగ్యం కోసం నౌకలపై సరిపడినంత సమయం, విశ్రాంతి.

■ వేటగాళ్లకు సక్రమ చెల్లింపులకు విధానాలు నిర్ణయించుట.

■ చేపల వేటలు సాగించు నౌకలపై తగుప్రమాణంలో నాణ్యమైన వసతి సదుపాయాల కల్పన.

■ వైద్య సబందమైన రక్షణ - నౌకపైయున్న కనీసం ఒక వేటగానికి అత్యవసర వైద్య సేవ లలో శిక్షణ, స్తోమత కల్పించుట.

■ ఒడ్డుపై వేటగాళ్లకు వైద్య చికిత్సలు పొందే హక్కును గుర్తించుట.

■ చేపల వేటలు సాగించు నౌకలపై వృత్తిపర ప్రమాదములు, రుగ్మతలు, పనికి సంబంధి ంచిన అపాయములు కలగకుండా నివారణ.

■ చేపలవేట సాగించు నౌకలపై యోగ్యమైన పరిమాణములో ఆహారం, మంచినీటి వస తి సమకూర్చడం.

■ వేర్వేరు రకాల వలల వాడుక, తాము తలపెట్టిన చేపల వేట సాగించు పద్ధతిలో అవగ ాహన కల్పించుటకు, వేటగాళ్లకు శిక్షణ.

■ చేపల వేట సాగించే నౌకలలో ప్రమాదాలను రిపోర్టు చేయుట, పరిశోధించుట.

■ వేటగాళ్ళు, వారిపై ఆధారపడిన వారికి సాంఘిక భద్రత - రక్షణలో లబ్ధిపొందేలాచూచ ఎట.

■ కన్వెన్షన్ ప్రొవిజన్ల ప్రకారం జీవన పరిస్థితులు, పనిచేయు పరిస్థితులు ఉన్నట్లు యో గ్యమైన అధికారినుండి పొందిన పత్రములు, వేటాడు నౌకలపై తీసుకొని వెళ్ళుటకూడా అవసరమై ఉన్నది.

పతాకదేశాలు ఫిష్షింగ్ కన్వెన్షన్ 2007 పనిలోని అవసరాలను, కోరిన విధంగా అమలు చేయుటకు తనిఖీలు చేయుట, రిపోర్టులు పంపుట, ఫిర్యాదు పద్ధతులను అన ఎసరించ వలసివుంది. సరియైన జరిమానాలు వేయుట, సరిదిద్దు పద్దతులు ఆచరించ ఎట చేయవలసి ఉన్నది. వారి పోర్టుకు చేరిన నౌకలు కన్వెన్షన్‌లో నిర్ధేశించిన విధంగా

ఉండని పక్షములో, పోర్టు దేశాలుకూడా సదరు ప్రొవిజన్లను, పతాకదేశాలకు తెలియపర్చవలసిఉంది. ఏదైనా నౌకలలో వేటగాళ్ళ రక్షణ, ఆరోగ్యంనకు, హానికలిగించేటట్లు ఉన్న ఎడల వానిని సవరించుటకు పోర్టుదేశాలు చర్యలు తీసుకొనవచ్చును.

**ఫిష్షింగ్ కన్వెన్షన్ 2007 పనిలోని ప్రొవిజన్లు అమలు పర్చుటలో, అభివృద్ధి చెందుతున్న దేశాలకు సహకరించుటకు ఏమైనా ప్రత్యేక ప్రొవిజన్లు ఉన్నాయా?**

సదా అనుసరించు విధానములో అభివృద్ధి చెందుతున్న దేశాలకు అదనపు సరళీకృత విధానం కల్పించబడింది. కన్వెన్షన్ పరిధిలోనికి వచ్చిన నౌకలపై వున్న వేటగాళ్ళు, చేపల వేటలు సాగించు వివిధరకముల నౌకల విషయములో ఆచరించుటకు ప్రత్యేక సదుపాయం ఉంది.

**ఫిష్షింగ్ కన్వెన్షన్ 2007 పని సక్రమముగా అమలు జరిపేలా చేయుటకు వేటగాళ్ళు, పౌర సంఘాల సంస్థలు ఏమి చెయ్యాలి?**

ఫిష్షింగ్ కన్వెన్షన్ 2007లో పని సక్రమంగా ఉండుటకు, జాతీయ స్థాయిలో ఉద్యమములు చేపట్టుట ద్వారా ఆమోదించునట్లు చేయాలి. కన్వెన్షన్ అమలు పర్చుటకు శాసనాన్ని తగిన స్థాయిలలో అభివృద్ధిచేసి, మెరుగుపర్చు చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వ అధికారుల చేయూత పొందుటకు, యాజమానులు, కార్మికుల సంస్థలు జాతీయ స్థాంయిలో ఉద్యమించుటకు, సంప్రదింపులద్వారా, భాగస్వామ్య పద్ధతుల ద్వారా కన్వెన్షన్ పరిధిలోకి తీసుకు రావలసిన లేదా కన్వెన్షన్ పరిధినుండి, తాత్కాలికంగాగాని, మధ్యస్థాయిలో కాని తొలగించుటకు వేర్వేరు రకాల వేటగాళ్ళు, చేపల వేటలు సాగించు నౌకల గుర్తింపుకు, ఇది ఎంతో సహకరించగలదు. నౌక పరిమాణం, అది 7 రోజులు కంటే ఎక్కువ మించి వేట సాగించే విషయం, కాంటినెంటల్ షెల్ఫు దాటి లేదా 200 నాటికల్ మైళ్ళ దూరంమించి వేట సాగించే విషయాలను అన్నింటిని దృష్టిలో ఉంచుకుని అన్ని రకాల వేటలు సాగించు నౌకలను గుర్తించుటకు, ఈ పద్ధతి అవసరమైఉన్నది. అంతే కాకుండా ఏరకమైన 24 మీటర్ల కన్నా తక్కువ పొడవుఉన్న చేపల వేటలు సాగించునౌకలను, అందులో పనిచేసే కార్మికులను, కన్వెన్షన్ పరిధిలోకి తెచ్చుటకు, వేటాడే వ్యవధి, వేటాడే ప్రాంతం, వేటాడే పద్ధతి మున్నగు ఇతర విషయాలపై ఆధారపడి ఉంటుంది. కన్వెన్షన్లోని కొన్ని ప్రొవిజన్లనుండి రాయితీ, అలాగే మినహాయింపు పొందిన వేటగాళ్ళను, చేపల వేట సాగించు నౌకలను గుర్తించాలి.

అందరు వేటగాళ్ళకు అన్వయించే కన్వెన్షన్లోని ప్రొవిజన్లను గుర్తించవలసిన అవసరంఉంది. ఉదాహరణకు అవసరమైన కనీస వయస్సు, సక్రమ చెల్లింపులు, సాంఘిక భద్రత, వంటి ప్రొవిజన్లను అందరి వేటగాళ్ళకు వర్తించేలా చూడాలి. అభివృద్ధి చెందుతున్న ఎక్కువ దేశాలు సరైన మౌలిక సదుపాయాలు లేక, సంస్థాగతంగా బలహీనంగా ఉను

న్నాయి. ప్రభుత్వం కన్వెన్షన్ అమలు పరచే శక్తి పెంపొందించుటకు, భారీగా మత్స్యవనరు
ల సక్రమ నిర్వహణ, సముద్రతీరంనందు లేదా సముద్రపు చేపల వేటాడు నౌకల భద్రత
ను, చూసే అధారిటీని, మరియు కార్మిక పాలన విషయాలలో పునశ్చరణ చేపట్ట వలసి
ఉంది. ఫిష్షింగ్ కన్వెన్షన్ 2007 పనిని అభివృద్ధిచెందుతున్న దేశాలు అమలు పర్చుటకు
, శాసనాల అనుకరణకు అటువంటి మార్పు సహకరించగలదు. 24 మీటర్ల కన్నా తక్కు
వ పొడవు ఉన్న చేపల వేటలు సాగించు నౌకలు, అట్టి నౌకలపై ఉండే వేటగాళ్లకు, అభి
వృద్ధి చెందుతున్న దేశాలలో ఇప్పటి వరకు అరుదుగా ఉన్న కార్మిక వ్యవస్థ, బలోపేతం చే
యుటకు ఇది ఉపయోగించును.

# 7. ముగింపు

## కొన్ని ముగింపు పరిశీలనలు

వేటగాండ్ర కొత్త నియామకాలు, చేపలు వేట నౌకలపై వారి జీవన పరిస్థితులు, పనిచేసే పరిస్థితులు, సాంఘిక భద్రత సమకూర్చుటలోనూ, చేపల వేట రంగంలో ప్రధానమైన కార్మిక ప్రామాణికములు, ఫిష్షింగ్ కన్వెన్షన్ 2007 పనిలో పొందుపర్చబడ్డాయి. ఇవి మత్స్యకారులు పనిచేసే అమానుష పరిస్తితుల నుండి రక్షించును. ప్రపంచ వ్యాప్తంగా ఉన్నతస్థాయి - సన్నకారు స్థాయిచేపల వేటలకు, చేపల వేటలలోని మత్స్యకారులు పనిచేసే పరిస్థితులు, వారి జీవన పరిస్థితులు మెరుగుపడేలా ఉండాలి. అంతర్జాతీయ కార్మిక కన్వెన్షన్ సెక్రటరీ జనరల్, ఫిష్షింగ్ కమిటీ 2004లో సభను ఉద్ధేశించి మాట్లాడుతూ, గుర్తించినది "కన్వెన్షన్ రక్షణ వలయమునుండి ఏవేటగాడు, అజాగ్రత్త వలన తప్పి కొనకూడదు. దీన్ని సాధించటానికి వలయొక్క కన్ను సక్రమంగా ఉండాలి. ప్రతీ విషయం రాయితీ పొందేలా, కళ్ల అమరిక, చాలా పెద్దగా ఉండకూడదు. ఆమోద విషయంలో కాని, అమలుపర్చు విషయంలో కాని, ఊపిరాడనంత చిన్నదిగా కూడా ఉండకూడదు". ప్రభుత్వాలు, వేటగాళ్ళు, నౌకల యజమానుల గ్రూపులు, స్వచ్ఛందసేవా సంస్థలు ప్రపంచ వ్యాప్తంగా ఫిష్షింగ్ కన్వెన్షన్ 2007 పటిష్టంగా అమలుకు కలిసి పనిచేయాలి.